# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

**TELUGU**

*India's National Spiritual Newspaper* ₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

1969 TO 2029 ECHO OF HIS CALL SINCE 1950

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

**Vol. XXXI** YEAR OF OUR LORD JESUS CHRIST, 2026 MAY **No. 06**


## THE HOLY BIBLE

Please memorize this portion

సామెతలు 31:23-31

23. ఆమె పెనిమిటి దేశపు పెద్దలతో కూడ కూర్చుండును గవినియొద్ద పేరుగొనినవాడై యుండును.

24. ఆమె నారబట్టలు నేయించి అమ్మును

25. నడికట్లను వర్తకులకు అమ్మును. బలమును ఘనతయు ఆమెకు వస్త్రములు ఆమె రాబోవు కాలము విషయమై నిర్భయముగా ఉండును

26. జ్ఞానము కలిగి తన నోరు తెరచును కృపగల ఉపదేశము ఆమె బోధించును.

27. ఆమె తన యింటివారి నడతలను బాగుగా కనిపెట్టును పనిచేయకుండ ఆమె భోజనము చేయదు.

28. ఆమె కుమారులు లేచి ఆమెను ధన్యురాలందురు

29. చాలామంది కుమార్తెలు పతివ్రతాధర్మము ననుసరించియున్నారు గాని వారందరిని నీవు మించినదానవు అని ఆమె పెనిమిటి ఆమెను పొగడును.

30. అందము మోసకరము, సౌందర్యము వ్యర్థము యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడబడును

31. చేసిన పనినిబట్టి అట్టిదానికి ప్రతిఫల-మియ్యదగును గవునులయొద్ద ఆమె పనులు ఆమెను కొనియాడును.

## మీ నిశ్శబ్ద సహనము దేవుడు వాగ్దానము చేసిన ఆనందముగా వికసిస్తుంది

**Your Silent Endurance Will Blossom Into God's Promised Joy!**

సహోదరి. ఏంజెలిస్



ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యల విస్తరించబడిన కుటుంబ సభ్యు-లందరికి మన రక్షకుడు మరియు ప్రభువైన యేసుక్రీస్తు నామములో శుభములు.

మాతృదినోత్సవము కేవలము మరో వేడుక మాత్రమే కాదు, నిశ్శబ్దముగా వారి భారములను మోసికొను స్త్రీలను, ఫిర్యాదు చేయకుండ సహించువారిని, ఇతరుల కలలు నెరవేరుటకు వారి కలలను ప్రక్కన పెట్టిన స్త్రీలను మనము గుర్తించి వారిని ఘనపరచు ప్రత్యేక సమయము ఇది.

నేను తల్లి గురించి మాట్లాడుచున్నప్పుడు, శారీరక సంబంధమైన పిల్లలు కలిగిన తల్లుల గురించి మాత్రమే నేను సూచించడము లేదు. నేను ఆత్మ సంబంధమైన తల్లులను కూడ ఘనపరచుచున్నాను మరియు ప్రతి స్త్రీ మోస్తుంది, పోషిస్తుంది, కాపాడుతుంది మరియు విశ్వసించుటకు కొనసాగిస్తుంది-అది బాధ కలుగజేసినప్పటికి కూడ. అనేక కుటుంబములలో తల్లుల బాధ్యతలను ప్రేమతో తీసుకొను తండ్రులను కూడ నేను గుర్తించుటకు ఇష్టపడుచున్నాను.

మీలో ప్రతి ఒక్కరికి మాతృదినోత్సవ సంతోషకరమైన మరియు ఆశీర్వాదకరమైన శుభములు.

తరువాయి భాగము 3వ పేజిలో


ప్రతిధ్వనించు పిలుపు

క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!



ప్రతిరోజు 2 నిమిషముల వర్తమానము

**Pr. S. Sam Selva Raj!**

in English, Hindi Language - 1.00 A.M.,
in Tamil & Telugu Language - 2.00 A.M.

**and**

Tamil & English Message & Prayer

**Sunday 8.30 A.M. & 6.00 P.M.**

Please Subscribe if you are blessed! Share with whom you love & care!!

# ECHO OF HIS CALL - (Marching towards 60th year)

## *from your dearly beloved brother...*





...నేను పునరుత్థానమును జీవమునై యున్నాను.... యోహాను సువార్త 11:25

### మా మిషన్ విధానము

అది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధించబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయందు ఉన్నది.

ప్రభువునందు ప్రియులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు సాటిలేని నామమున మీకు శుభములు!

గడచిన నెల, మా పరిచర్యల ద్వారా, అనేకులు ఆశీర్వదించబడ్డారు మరియు పాపమునుండి, పేదరికమునుండి మరియు రోగమునుండి విడుదల పొందారు. ఈ పరిచర్యలలో ప్రత్యక్షముగా మరియు పరోక్షముగా పాలుపంపులు పొందిన ప్రతి ఒక్కరిని ప్రభువు ఆశీర్వదించునుగాక. ప్రపంచమునకు తన మహిమను బయలుపరచుటకు ప్రభువు మనలను సృజించాడు. నా నిమిత్తము నేను నిర్మించిన జనులు నా స్తోత్రమును ప్రచురము చేయుదురు (యెషయా 43:21).

ఆయన కొరకు ప్రయాసపడువారికొరకు గొప్ప బహుమానములు ఎదురుచూచుచున్నాయి. ప్రభువు ఈ విధముగా వాగ్దానము చేశాడు, ...నీకు ప్రతిగా మనుష్యులను అప్పగించుచున్నాను నీ ప్రాణమునకు ప్రతిగా జనములను అప్పగించుచున్నాను. యెషయా 43:4.



మా ప్రధాన సంఘములో విరామ బైబిల్ పాఠశాల శిక్షణ కార్యక్రమము

ఈ సంవత్సరము ఏప్రిల్- మే నెలల కాలమున విరామ బైబిల్ పాఠశాల పరిచర్యలలో పాలుపంపులు పొందు వారికి విరామ బైబిల్ పాఠశాల శిక్షణ కార్యక్రమము మా ప్రధాన సంఘమునందు మార్చి 19, 2026న నిర్వహించబడము జరిగినది. దాదాపు 150 మంది అనేక సంఘములనుండి కార్యక్రమమునకు హాజరై ఎంతగానో ఆశీర్వదించబడ్డారు.

సిద్ధపాటు శిక్షణ కార్యక్రమము ఫలితముగా, విరామ బైబిల్ పాఠశాల కార్యక్రమములు డినామినేషన్ వ్యత్యాసములు అనేవి ఏమి లేకుండ భారతదేశమంతట పిల్లల కొరకు అనేక సంఘములలో నిర్వహించబడ్డాయి. పిల్లల పరిచర్యలలో పాలుపంపులు పొందిన వ్యక్తుల కొరకు, సంఘముల కొరకు, పిల్లలకొరకు ప్రార్థించడము మరియు సహకరించడము మన ప్రాథమిక బాధ్యత. సమయమందును అసమయమందును వాక్యమును ప్రకటించుము... 2వ తిమోతి 4:2.

విరామ బైబిల్ పాఠశాల శక్తివంతమైన సాధనముగా నిరూపించబడినది. భారతదేశమందు అనేకమంది విద్యావంతులు, పారిశ్రామికవేత్తలు, మరియు రాజకీయనాయకులు వారి బాల్య దినములయందు విరామ బైబిల్ పాఠశాలకు హాజరయ్యారు.

HON. EDITOR-IN-CHIEF
Rev. Dr. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.
EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org
YOUTUBE CHANNEL
Echo of His Call

సమర్పణ, ప్రేమ మరియు దర్శనముతో నిరామ బైబిల్ పాఠశాల పరిచర్యలలో సేవచేస్తున్నవారు మన దేశ భవిష్యత్తు మరియు ప్రపంచము కొరకు భక్తి కలిగిన తరమును తయారు చేయుదురు. ఈ బాధ్యతలో విఫలమైనట్లయితే ఇది సువార్తను వ్యతిరేకించు మూర్ఖమైన వక్ర తరముగా పిల్లలు మారు అవకాశమున్నది.

సవాలుతో కూడిన సమయములలో ప్రభువు మమ్ములను బలపరచి ప్రతి ఆటంకమును విజయవంతముగా జయించుటకు మాకు సహాయము చేయులాగున దయచేసి మీ ప్రార్థనలలో మమ్ములను ఎత్తిపట్టుకొనుము. నిరంతర ఆర్థిక సహకారము, సమర్పణ కలిగిన పనివారు, అనుకూలమైన రాజకీయ పరిస్థితి మరియు ఆయన ప్రత్యేక అభిషేకము మరియు ఆశీర్వాదము అను విషయములలో ఆయన సహాయము కొరకు మేము ప్రభువు వైపు చూస్తాము.

కృప మీకు తోడైయుండునుగాక. ఆమేన్!

క్రీస్తుయేసునందు, మీ సేవకుడు,
పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్,
E.mail : sam@echoofhiscall.org

1వ పేజీ తరువాయి భాగము

## దేవుడు తల్లివలె!

బైబిల్ తరచు తండ్రి యొక్క చిత్రణను ఉపయోగించి దేవుతిని సూచిస్తుంది. ఏది ఏమైనా, లేఖనము సున్నితమైన, పోషించే మరియు కరుణ కలిగిన దేవుని స్వభావమును తల్లి చిత్రణ ద్వారా కూడ బయలుపరుస్తుంది.



- ఒకని తల్లి తన కుమారుని ఆదరించునట్లు దేవుడు తన ప్రజలను ఆదరించును(యెషయా 66:13)
- తన పిల్లలను పోషించి జాగ్రత్త తీసుకొను తల్లిలాగా దేవుడు వివరింపబడ్డాడు (యెషయా 66:11)
- తన రక్షణాత్మకమైన ప్రేమను ప్రదర్శిస్తూ, తన పిల్లలను కాపాడే పరాక్రమవంతురాలైన తల్లితో దేవుడు పోల్చబడ్డాడు (హోషేయ 13:8).
- తల్లి తన గర్భమున పుట్టిన బిడ్డను మరచిన మరచునేమో గాని దేవుడు ఎప్పటికిని తన ప్రజలను మరచడు అని ఆయన ప్రకటించాడు (యెషయా 49:15).
- కోడి తన పిల్లలను తన రెక్కల క్రిందికి కూర్చుకొని ఏ విధముగా కాపాడుతుందో అదే విధముగా దేవుడు తన పిల్లలను సమకూర్చి వారిని కాపాడును (మత్తయి 23:37).

ఈ వాక్యభాగములు మనకు జ్ఞాపకము చేయునదేమనగా దేవుని ప్రేమ తండ్రి యొక్క బలమును మరియు తల్లియొక్క సున్నితత్వమును కలిగియుంటుంది. లక్ష్యముచేయు మరియు పోషించు దేవుని గుణములను గురించి ఈ విధముగా చెప్పుకుంటు వెళ్లవచ్చును. ఇవి ఆయన లోతైన మరియు కరుణగలిగిన హృదయమును తన పిల్లల పట్ల కలిగియున్నట్లు బయలుపరుస్తాయి.

## శారా నవ్వింది!

లేఖనాల్లోని ప్రతి తల్లి, దేవుడు ఒక అసాధారణ వాగ్దానంతో ఆమె జీవితములోని సాధారణ లయలోనికి అడుగుపెట్టిన క్షణాన్ని అనుభవించింది.

బైబిల్ ఆదికాండము 18:12వ వచనములో ఈ విధముగా తెలియజేసినది.

శారా- నేను బలము ఉడిగిన దాననైన తరువాత నాకు సుఖము కలుగునా? నా యజమానుడు వృద్ధుడై యున్నాడుగదా అని తనలో నవ్వుకొనెను.

దేవుడు ఆ క్షణమును చూశాడు.

అదేవిధముగా, అబ్రహాము కూడ దేవుడు తనకు కుమారుడిని వాగ్దానము చేసినప్పుడు నవ్వాడు. ఆదికాండము 17:17 సెలవిచ్చునదేమనగా.

అప్పుడు అబ్రాహాము సాగిలపడి నవ్వి- నూరేండ్లవానికి సంతానము కలుగునా? తొంబదియేండ్ల శారా కనునా? అని మనస్సులో అనుకొనెను.

ఒకే వాగ్దానమును ఇద్దరు విన్నప్పుడు వీరిద్దరు నవ్వుకున్నారు, వారి నవ్వునకు దేవుని స్పందన వేరుగా ఉండెను. శారా నవ్వుపట్ల కేంద్రీకరించుటకు నేను ఇష్టపడుచున్నాను.

శారా నవ్విన తరువాత, దేవుడు కాలతీత ప్రశ్నను అడిగాడు:

యెహోవాకు అసాధ్యమైనది ఏదైనా ఉన్నదా?.... ఆదికాండము 18:14.

ఎంతటి లోతైన ప్రవచనాత్మకమైన మరియు వ్యాఖ్యాతుర్యమైన ప్రశ్న! ఇది కేవలము ప్రశ్నే కాదు, అయితే దేవుని పరిమితిలేని శక్తి మరియు సార్వ-భౌమాధికారముతో కూడుకొనిన శక్తివంతమైన ప్రకటనయై ఉన్నది.

మనము ఇక్కడ గమనించవలసినదేమనగా.

శారా నవ్వింది.




## అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయుటానికి సహాయపడుతుంది!

మా చిరునామా :
ప్రతిధ్వనించు పిలుపు
10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, పేపాక్, చెన్నై- 600 005, ఇండియా
ఫోన్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org

. గట్టిగా కాదు

. బహిరంగముగా కాదు

. అయితే తనలో తాను నెమ్మదిగా.

అయినప్పటికీ దేవుడు దానిని విన్నాడు.

ఈ వర్తమానము ప్రతి తల్లికి- శారీరక, దత్తత తీసుకొను, ఆత్మ సంబంధమైన, ఎదురుచూస్తున్నవారు, బాధపడుచున్నవారు లేక ఇంక విశ్వసించుచున్నవారు:

- బయటికి నవ్వుచు లోపల కన్నీళ్లను దాచుకున్నవారు
- వారి హృదయములలో నిశ్శబ్ద నిరుత్సాహమును భరించుచున్నవారు
- వయస్సు, సమయము లేక నొప్పి కారణముచేత వారి కలలను ప్రక్కన పెట్టినవారు
- అదృశ్యులుగా, మెప్పు పొందనివారుగా, మరువబడినవారుగా, లేక చాలా ఆలస్యము కాబోలు అను మొదలగు విషయాలలో భావనకు గురియైనవారు.

ప్రియమైన దేవుని పిల్లలారా, తల్లి హృదయములోని దాగియున్న స్థలముల విషయమై ప్రభువు వ్యవహరించుటకు కోరుకొనుచున్నాడు- వాటిని బహిరంగపరచుటకు కాదు, అయితే స్వస్థపరచుటకు మరియు తిరిగి బాగుచేయుటకు.

## 1. తల్లులు నిశ్శబ్ద నవ్వును కొనసాగించుదురు!

ఆదికాండము 18:12వ వచనములో బైబిల్ సెలవిచ్చునదేమనగా, ... శారా తనలో నవ్వుకొనెను...

తల్లులు నిశ్శబ్ద నవ్వుకు మాస్టర్లై ఉన్నారు. మనము అరుదుగా మన లోతైన ఉద్వేగములను బయలుపరుస్తాము లేక పంచుకుంటాము, బదులుగా, మనము తరచుగా సెలవిచ్చునదేమనగా,

మనము పూర్తిగా అలసిపోయినప్పుడు, నేను క్షేమముగా ఉన్నాను.

మనము ఎంతగానో బాధకు గురియైనప్పటికీ, అది సరే.

మనము ఇంకను ఎదురుచూచు చున్నప్పటికీ నేను వెళ్లిపోయాను.

మన హృదయాలు ఇంకను కోరుకొనుచున్నప్పటికీ నాకు ఎంతమాత్రము అవసరము లేదు.

ఇందుకొరకే కాబోలు ప్రజలు తరచుగా సెలవిచ్చునదేమనగా స్త్రీలను అర్థము చేసుకోవడము కష్టము. ఇక్కడ శారా నవ్వు ఎటువంటిదో మనము చూడగలము.

. నిరుత్సాహము

. ఆలస్యము

. బాధ

. స్వీయ రక్షణ

ఆమె నవ్వు సంవత్సరముల బాధ మరియు నిరుత్సాహముతో రూపించబడినది. ఆ వెక్కిరింపు కళ్లు, పదునైన మరియు నిందించు మాటలు, మరియు ఆమె పరిస్థితిని ఆత్మ సంబంధముగా మలచుటకు నిరంతర ప్రయత్నములు- ఆమెను ఒక శాపముగా అభివర్ణిస్తు సంవత్సరముల తరబడి ఈ విధముగా బాధకు గురి అగుటచేత ఆమె హృదయము కఠినపరచబడినది, ఆమెను రక్షణాత్మకముగా, నిర్లిప్తంగా మరియు భావోద్వేగపరముగా దూరముగా ఉంచేలా చేయునది.

కాబట్టి ఆమె దేవుని వాగ్దానమును చివరకు విన్నప్పుడు-ఒకరోజు తల్లివి అవుతావని-సంబరాలు చేసుకోవడానికి ఆమెలో ఇంకేమి మిగలలేదని నేను అనుకుంటున్నాను.

మనలో అనేకులు, తల్లులు మాత్రమే కాదు, ఈ నిశ్శబ్ద మార్గములో నవ్వుదురు- మనము దేవుని పట్ల సందేహమును కలిగియున్నామని కాదు, అయితే మనము మన హృదయములను కాపాడుకొనుచున్నాము.

అయినప్పటికీ, ఇక్కడ అందమైన సత్యము ఉన్నది. దేవుడు ఆ నవ్వును విన్నాడు.

శారా గుడారములోపల ఉండెను ఇది సంభవించినప్పుడు. ఆమె నవ్వు దాచబడియుండెను, మానవ కన్నులకు కనిపించలేదు, అయినప్పటికీ దేవుడు దానిని చూశాడు మరియు దానిని విన్నాడు.

మన జీవితములలో దేవుడు ఇటువంటి క్షణములను జోక్యము చేసుకున్నప్పుడు, మనలను అవమానపరచుటకు ఆయన దానిని చేయడు- అయితే మనలను స్వస్థపరచుటకు.

## 2. దేవుడు తల్లి యొక్క సందేహమును సవాలు చేయును!

అబ్రాహాము మరియు శారాల నవ్వులకు మధ్య వ్యత్యాసము ఉన్నది. అబ్రాహాము ఆశ్చర్యముతో, వార్త వినుట వలన కలిగిన ఆనందముతో మునిగి నవ్వాడు. శారా, ఏది ఏమైనా, బాధ మరియు నిరుత్సాహములోనుండి నవ్వినది.

శారా ఎందుకు నవ్వెను అని దేవుడు శారాను ఎందుకు అడిగాడు?

శారా ఎందుకు నవ్విందో దేవునికి తెలియదు అని మీరు అనుకుందురా? ఆయన ఆమె బాధను అర్థము చేసుకొనడని మీరు అనుకుందురా?

క్రొత్త నిబంధనలో కూడ, యేసుక్రీస్తువారు పుట్టు గ్రుడ్డివానిని స్వస్థపరచునప్పుడు, ఆయన అటువంటి ప్రశ్ననే అడిగాడు. మార్కు సువార్త 10:51వ వచనములో ఆయన సెలవిచ్చినదేమనగా, నేను నీకేమి చేయగోరుచున్నావు? ... గ్రుడ్డివాడు సెలవిచ్చినదేమనగా, బోధకుడా, నాకు దృష్టి కలుగజేయుము. దీనికంటే మరి దేనిని అతడు అడుగగలడు?

దేవుడు ఇటువంటి ప్రశ్నలను మనలను అడుగును ఆయనకు తెలియక కాదు, అయితే, శారావలె- మనము ఎప్పుడు లేక ఏ విధముగా అవిశ్వాసము మన హృదయములలో నెమ్మదిగా చోటుచేసుకుంటుందో గుర్తించవలెను.

దేవుడు వెంటనే శారా విషయములో జోక్యము చేసుకున్నాడు.

....వృద్ధురాలనైన నేను నిశ్చయముగా ప్రసవించెదనా అని శారా నవ్వనేల? ఆదికాండము 18:13

ఆయన గద్దింపు శిక్షకాదు- ఇది ఉత్తేజము. కొన్నిసార్లు ఆమె విశ్వాసమును తిరిగి పురికొల్పుటకు దేవుడు ఖచ్చితముగా తల్లిని ఎదుర్కోవాలి.

ప్రియమైన స్నేహితులారా, దేవుడు మనలను ఎదుర్కొంటాడు అది జ్ఞాపకముంచుకొనుము.

. మనము ఇంకను ప్రార్థించుచున్న విఫల కోరిక

. మనము ఎదురుచూడటమంత ఆపివేసిన వాగ్దానము

. మనము విశ్వసించకుండ నిలిపివేసిన గుర్తింపు

. మనము విడిచిపెట్టిన భవిష్యత్తు.

. మనము కోల్పోయిన కలలు.

స్త్రీ ధర్మము నిలిచిపోయిన గర్భమును తిరిగి పనిచేయునట్లు ఆయన చేయుట.

మొద్దుబారిపోయిన విశ్వాసాన్ని అతడు పునరుజ్జీవింపజేస్తున్నాడు.

తరువాయి భాగము 6వ పేజిలో

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6)
ప్రార్థనా మనవులు

## మే 19 2026 నుండి 2026 జూన్ 18వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

మే 19. మా మిషన్ పనివారిచేత లోతైన సమర్పణ ప్రదర్శించబడినందున

మే 20. మా పనివారి కుటుంబములపైన ఆయన సమృద్ధి ఆశీర్వాదములను బట్టి

మే 21. గందరగోళ మరియు యుద్ధ భయమునుండి అన్ని దేశాల పట్ల దేవుని కాపుదలను బట్టి

మే 22. రాజకీయ మరియు మతపరమైన వ్యతిరేకతల మధ్యలో మా క్రైస్తవ పరివారముల ఎదుగుదల మరియు పట్టుదలను బట్టి.

మే 23. సమాజములోని ప్రతి విషయమునందు స్త్రీలు ఉన్నతి మరియు సాధికారితను బట్టి.

మే 24. మా సువార్త ముద్రణా యంత్రము సమర్పణ కలిగిన పనివారిచేత నిరంతరము మరియు ప్రభావవంతముగా పనిచేయుచున్నందున

మే 25. మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల సెమినరీ బైబిల్ కళాశాలలలో నూతన విద్యార్థుల ప్రవేశమును బట్టి

మే 26. మా సెమినరీ బైబిల్ కళాశాలలోని సమర్పణ కలిగిన ఉద్యోగస్థుల ఆశీర్వాదమును బట్టి

మే 27. మా ప్రధాన సంఘము మరియు దాని శాఖ సంఘములలో నిర్వహించబడుచున్న ఆదివారపు కార్యక్రమములను బట్టి

మే 28. మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు (బైబిల్ కోర్) మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సుల అభివృద్ధిని బట్టి

మే 29. మా సీనియర్ పాస్టర్, యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును సమస్త కీడులనుండి ప్రభువు కాపాడుచున్నందున బట్టి

మే 30. మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘముల సభ్యులందరిపైన దేవుని ఆశీర్వాదములనుబట్టి

మే 31. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, గ్రేట్ కమిషన్ భాగస్వాములు, విన్నపములు తెలియజేయు భాగస్వాములు మరియు వారి కుటుంబములను బట్టి

జూన్ 01. మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములచేత నిర్వహించబడిన విరామ బైబిల్ పాఠశాలలపైన ఆశీర్వాద-ములనుబట్టి.

జూన్ 02. 2026-2027 అకాడమిక్ సంవత్సరమునకుగాను సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క అద్భుతమైన ఆశీర్వాదమును బట్టి

జూన్ 03. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలయొక్క 10వ తరగతి విద్యార్థులు ఉత్తమరీతిలో ఉత్తీర్ణత సాధించుటలో ఆశీర్వాదమును బట్టి.

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

జూన్ 04. మా ఉప సంపాదకుల మరియు వారి కుటుంబములయొక్క నిరంతర ఆశీర్వాదములకొరకు

జూన్ 05. ప్రతి సాధ్యమైన మార్గములో మరియు పరిమాణములో మా పరిచర్యలు విస్తరించబడునట్లు

జూన్ 06. మా సహకారులు, శ్రేయోభిలాషులు, మరియు స్నేహితులు అనగా ప్రార్థన మరియు ఆర్థిక సహకారము ద్వారా నమ్మకముగా మా పరిచర్యలను ఎత్తిపట్టుకొను వారి కొరకు

జూన్ 07. ప్రపంచమంతట ఉన్న రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు, మరియు ప్రభుత్వ అధికారుల కొరకు

జూన్ 08. అమెరికా, ఇశ్రాయేలు మరియు ఇరాన్‌ల మధ్య జరుగుచున్న యుద్ధము ద్వారా ప్రభావితమైన దేశాలు, తమ మౌలిక సదుపాయాలను పునర్నిర్మించుకొని, వేగముగా కోలుకొనులాగున

జూన్ 09. ప్రపంచవ్యాప్తముగా విరామ బైబిల్ పాఠశాలకు హాజరైన పిల్లలు వారి విశ్వాసమందు నిరంతరము పెరుగులాగున

జూన్ 10. జరుగుచున్న యుద్ధములు ముగించబడులాగున, ప్రపంచమంతట సమాధానము ఉండులాగున

జూన్ 11. 2026-2027 అకాడమిక్ సంవత్సరమునకుగాను సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలలో నూతన విద్యార్థుల ప్రవేశము కొరకు

జూన్ 12. 2026-2027 అకాడమిక్ సంవత్సరమునకుగాను మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల బైబిల్ కళాశాలలకు తగిన విద్యార్థుల ప్రవేశము కొరకు

జూన్ 13. మా ఉద్యోగులు మరియు వారి కుటుంబముల చక్కని ఆరోగ్యము కొరకు

జూన్ 14. అన్ని క్రైస్తవ సంస్థలమీద దేవుని ఆశీర్వాదములు మరియు కాపుదల కొరకు

జూన్ 15. మా వలురకములైన పరిచర్యల ద్వారా సువార్త అందని ప్రదేశములకు సువార్తతో దర్శించుటలో దేవుడు బలపరములాగున

జూన్ 16. భూమిమీద ఆయన రాజ్యమును నిర్మించుటకు దేవుడు మాకు గొప్ప దర్శనమును ఇవ్వునట్లు

జూన్ 17. ప్రపంచములోని యౌవనులు మరియు పిల్లలు యేసుక్రీస్తును వారి స్వంత రక్షకునిగా అంగీకరించునట్లు

జూన్ 18. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబము యొక్క నడిపుదల, చక్కని ఆరోగ్యము, కాపుదల కొరకు.

4వ పేజీ తరువాయి భాగము

## 3. దేవుని వాక్యము ఎక్కడైనా తల్లిని కనుగొంటుంది!

మనము ఎక్కడ ఉన్నప్పటికీ దేవుడు చూస్తాడు అన్న వాస్తవమును నేను ప్రేమించుదును. అబ్రాహాము గుడారము బయట ఉన్నాడు, అయితే శారా గుడారము లోపల ఉండెను. అయినప్పటికీ దేవుడు ఆ స్థలములోనే మాట్లాడాడు.

అదే విధముగా, యేసుక్రీస్తు అంజూరపు చెట్టు క్రింద ఫిలిప్పును చూశాడు.

దేవుడు గుడారములో నుండి బయటకు రమ్మని శారాను పిలువలేదు.

ఆమె ఉన్నచోటనే ఆయన ఆమెతో మాట్లాడాడు! మనము ఎక్కడ ఉన్నప్పటికీ దేవుడు మనతో మాట్లాడ-తాడు.

మనలో అనేకులు బాధపడినవారుగా, పని భారము కలిగినవారుగా, ఒకరికొరకు నిరంతరము శ్రద్ధ వహించడము, మరియు నిశ్శబ్దముగా మన బాధ్యతలను నెరవేర్చుటము అను మొదలగువాటిలో నిలిచియున్నారు.

అయినప్పటికీ దేవుడు తల్లులతో మాట్లాడును.

- వంటగదులలో
- కార్లలో
- పనిచేయు స్థలములలో
- ప్రార్థన గదులలో
- వైద్యశాల గదులలో
- అర్థరాత్రి కన్నీరు కార్చు సమయములో
- నిశ్శబ్ద యుద్ధములలో
- నెరవేరని కలల మధ్యలో

ప్రియమైన దేవుని పిల్లలారా, నిరీక్షణను కోల్పోవద్దు. నీవు ఎక్కడ ఉన్నప్పటికీ ఆయన నిన్ను చూస్తాడు. మీ కుటుంబమునుండి, మీ స్నేహితులనుండి లేక లోకమునుండి మీరు దాగుకొనవచ్చును- అయితే మీరు దేవుని నుండి దాగుకొనలేరు. తల్లి మనపట్ల జాగ్రత్త తీసుకొనునట్లు ఆయన మనలను చూచువాడైయున్నాడు.

## 4. వాగ్దానము రాకమునుపు దేవుడు తల్లి హృదయమును పునరుద్ధరిస్తాడు!



శారా హృదయములో విశ్వాసము జన్మించాలి

శారా గర్భములో ఇస్సాకు పుట్టకమునుపు, ఆమె హృదయములో విశ్వాసము జన్మించాలి. మానవజాతికొరకు గొప్ప దేవుని వాగ్దానమును శారా తన జీవితములో అనుభవించవలసియున్నది. ఇది జరుగకమునుపు, దేవుడు ఆమెలో తన కార్యమును జరిగించాలి.

యెహోవాకు అసాధ్యమైనది ఏదైనా ఉన్నదా? అని ఆయన ఆమెను అడిగాడు.

ఇది సామర్థ్యమును గురించిన ప్రశ్నకాదు, అయితే ఇది అనుమతికి సంబంధించిన ప్రశ్న. దేవుడు సెలవిచ్చుచుండెను.

- తల్లి, బాగుపరచబడిన నీ హృదయము నాకు కావాలి.
- పునరుద్ధరించబడిన నీ నిరీక్షణ నాకు కావాలి.
- ఉజ్జీవింపచేయబడిన నీ విశ్వాసము నాకు కావాలి.
- మరల తెరువబడిన నీ ఆత్మ నాకు కావాలి.
- అసాధ్యమైనవాటిని నేను చేయగలనని విశ్వసించుటకు నీవు ప్రారంభించవలెనని నేను కోరుకొనుచున్నాను.

ప్రియమైన దేవుని పిల్లలారా, మనము విశ్వసించని దాని విషయములో మనము జన్మను ఇవ్వలేము.

నిరీక్షణను కోల్పోయి మరియు మరల మరల మరియు దీర్ఘకాలమునుండి నిలిచియున్న గాయముల-చేత స్పర్శ లేకుండ జీవించుచున్న మనలో కొందరితో దేవుడు మాట్లాడుచున్నాడు. నేను మిమ్ములను ప్రోత్సహించుటకు కోరుకొనుచున్నాను. తన ప్రణాళికతో మన జీవితములను అమర్చుటకు దేవుడు ఎదురుచూచుచున్నాడు. మన దర్శనము దేవుని దర్శనముతో అమర్చబడనట్లయితే, మన జీవితములో ఆయన ఏమైతే చేయాలని ఉద్దేశించాడో దానిని ఆయన చేయలేడు.

మనలోని కొందరి జీవితములలో దేవుడు ప్రస్తుతము పనిచేయుచున్నాడు. నిరుత్సాహపడకుండ లేక దేవునియందు సందేహించకుండ, దేవుని వాగ్దాన నెరవేర్పు కొరకు ఎదురుచూద్దాము, మనలను మనము పరీక్షించుకుందాము మరియు దేవుని చిత్తముతో మన జీవితములను సరిచేసుకుందాము.

## 5. దేవుడు తల్లియొక్క సందేహమును తల్లియొక్క గమ్యస్థానముగా మార్చును!

ఈ వేళ, దేవుడు మన సందేహములను మన గమ్య స్థానములుగా మార్చాలని నేను ప్రార్థించుచున్నాను. దేవుని వాగ్దానము ఒకప్పుడు శారా సందేహించినది, అయితే దేవుడు నిర్ణయించిన సమయమున సమస్తమును మార్చివేశాడు. ఇది మీకు నిర్ణయింపబడిన సమయముగా ఉండాలనేది నా ప్రార్థన.

తరువాయి భాగము 9వ పేజీలో

NEHEMIAH BIBLE COLLEGES,
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Rush for Admission!
Diploma in Theology & Bachelor of Theology
Medium : Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Qualification : 10th Standard & above
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 56 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

# ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

1. ప్రార్థన కార్యక్రమము - 24 గంటలు
2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు, తమిళ్ మరియు హిందీ
3. ప్రతిధ్వనించు పిలుపు - మాస పత్రికలు
   ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హిందీ, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్)
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు మరియు తమిళము
6. శాఖ సంఘములు : సంతోషపురము, బాలాజీనగర్ మరియు వేలచెరి
7. సువార్త భాగస్వాములు (పార్టనర్ల నెట్‌వర్క్)
8. శిక్షణ కార్యక్రమములు
9. క్రూసేడులు
10. సాహిత్యము పంచుట మరియు దానిని కొనసాగించుట
11. సువార్త ముద్రణా యంత్రము - ప్రచురణలు
12. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల - గ్రామ అంతర్ ఉన్నత పాఠశాల
13. సండేస్కూల్స్ (వేదిక) : ఆదివారము ఉదయము 10 : 30 గంటలకు
    (వేలచెరి, బాలాజీనగర్ మరియు సంతోషపురము) : ఆదివారము మధ్యాహ్నము 3 : 00 గంటలకు
14. తెల్లవారుజామున కార్యక్రమము : ఆదివారము ఉదయము 5 : 30 గంటలకు
15. ప్రారంభ ప్రార్థన : ఆదివారము ఉదయము 8 గంటలకు
16. తమిళ్ కార్యక్రమము : ఆదివారము ఉదయము 8 : 30 గంటలకు
17. యౌవనుల మీటింగ్ : ఆదివారము ఉదయము 11 గంటలకు
18. సహవాస భోజనము : ఆదివారము మధ్యాహ్నము 1 గంటకు
19. తెలుగు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
20. హిందీ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 5 గంటలకు
21. తమిళ్ మరియు ఇంగ్లీషు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 6 గంటలకు
22. అభిప్రాయ సమయము : ఆదివారము రాత్రి 7 : 30 గంటలకు
23. స్త్రీల ప్రార్థన : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు
24. హిందీ ప్రార్థన : బుధవారము సాయంకాలము 7 గంటలకు
25. పురుషుల ప్రార్థన : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు
26. శిష్యత్వపు సమావేశము : శనివారము సాయంకాలము 6 గంటలకు
27. గృహ కూడికలు : మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం.
28. ప్రత్యేక ప్రభువు బల్ల : ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం.
29. పరిచారకుల పునఃసమీక్ష సమావేశము : మొదటి శనివారము సాయంకాలము 6:00 గంటలకు
30. తల్లిదండ్రుల ప్రార్థన : మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు
31. రాత్రి ప్రార్థన : రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు
32. ఉపవాస ప్రార్థన : మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు
33. ప్రభువు బల్ల : రెండవ ఆదివారపు కార్యక్రమములు
34. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన : ప్రతిరోజు రాత్రి 10 గంటలకు
35. ఉద్యోగస్థుల ధ్యానము : ప్రతిరోజు ఉదయము 9 గంటలకు
36. కార్యాలయము : ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప)

# ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

## 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే బైబిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

## 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, **Post Box 2957**
CHEPAUK, CHENNAI - 600 005.
**Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,**
**Cell : 98410 71852, 95661 31858**
**E.mail : biblecor@yahoo.co.in**

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాధ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| **Account Name** | : | **ECHO OF HIS CALL EDUCATIONAL TRUST** |
| **Account Number** | : | **1023 2923 805** |
| **Bank Name** | : | **STATE BANK OF INDIA** |
| **Branch** | : | **TRIPLICANE, CHENNAI - 600 005** |
| **IFSC Code** | : | **SBIN 0000249** |
| **SWIFT Code** | : | **SBI NIN BB 455** |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## ... యెహోవాను ఆశ్రయించువాడు ధన్యుడు. సామెతలు 16:20.

నా పరిచర్య ప్రారంభ సంవత్సరముల తరువాత, విదేశాలలో క్రైస్తవ పరిచారకులు ఏ విధముగా నివసిస్తారు అని గ్రహించుటకు చాలా లోతైన కోరికను అభివృద్ధి చేసుకున్నాను-ఏ విధముగా వారు వారి ఆత్మసంబంధమైన జీవితములను ఎదుగుదలలో నడిపించుకుంటారో మరియు వారి పరిచర్యలను కొనసాగిస్తారు అను విషయములను తెలుసుకోవాలని ఆశించాను. ఏది ఏమైనా, ఆ దినములలో, నేను ఆర్థిక వనరులు, ప్రజా సహకారము, చివరికి నా ఆత్మ సంబంధమైన సామర్థ్యములపట్ల నిశ్చయత లేకుండ ఉంటిని.

నా స్వంత ఆశ్చర్యమునకు, 1989వ సంవత్సరములో నా డైరీయందు నా ప్రణాళికలను రికార్డు చేస్తున్నప్పుడు, ఆగష్టు నెలలో నేను మలేషియాను దర్శిస్తానని వ్రాసుకొనియుండుటను నాకుగా నేను కనుగొన్నాను. వెంటనే, నేను దాదాపు మూడు నెలలు దానిని గురించి పూర్తిగా మరచిపోయాను. ఒకరోజు, నా డైరీని నేను మరల చూచినప్పుడు, నేను వ్రాసుకున్న తేది సమీపించుచున్నదని గ్రహించాను. నేను గందరగోళమునకు గురియయ్యాను ఏమి చేయాలో తెలియలేదు, కావున్ నేను ఆ విషయమును ప్రార్థనలో ప్రభువునకు సమర్పించాను.

దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. ఫిలిప్పీ... 4:6.

దినములు గడిచాయి, అయినప్పటికి ఏమియు జరుగలేదు. నేను దూరదేశమునకు వెళ్లుటకు మరియు పరిచారకుడిగా ఉండుటకు అర్హత లేదని నేను పూర్తిగా ఎరిగియుంటిని. అయినప్పటికి, నేను దేవునియందు విశ్వాసమును కోల్పోలేదు.

ఆ సమయమందు, దేవుని వాక్య పరిచర్య చేయుటకు మలేషియా వంటి దేశములకు తరచుగా ప్రయాణము చేయు సహోదరుని కలిసే అవకాశమును నేను కలిగియుంటిని. నేను విదేశాలకు వెళ్లాలనే కోరికను అతనితో పంచుకున్నాను. తరువాయి సలహా కొరకు చెన్నైలోని తన గృహమును దర్శించమని అతడు నాకు సలహా చెప్పాడు. అతని మాట ప్రకారముగానే, ఒకరోజు తెల్లవారు జామున, అతనిని కలవడానికి చాలా దూరము ప్రయాణము చేశాను. ఏది ఏమైనా, ఈ రోజు నేను తీరిక లేకుండ ఉన్నాను మరుసటి దినమున రమ్మని చెప్పాడు. నేను మరల వెళ్లినప్పుడు, మరొక దినమున రమ్మని మరల చెప్పాడు. ఈ విధముగా నెల జరిగినది. నా సమయము మరియు ధనము ఈ విధముగా ఖర్చు అయిపోయినది. చివరకు, అతడు నాకు సహాయము చేయుటకు ఇష్టపడుటలేదని నేను గ్రహించాను.

తరువాత, అతడు నాతో చాలా కఠినముగా ఈ విధముగా చెప్పాడు, నీవు మలేషియా వెళ్లలేవు. కేవలము వరము కలిగిన మరియు నా వంటి సామర్థ్యము కలిగిన ప్రజలు మాత్రమే వెళ్లగలరు. మలేషియాలో ఎవరు నిన్ను అంగీకరించరు. నా దగ్గరకి మరల రావద్దు.

ఈ నిరుత్సాహము ఎదురైనప్పటికి, నేను నిరీక్షణను కోల్పోలేదు. దేవుని చిత్తము బయలుపరచబడుటకు నేను నిరంతరము ప్రార్థించాను మరియు ఓపికతో ఎదురుచూశాను.

రెండు వారముల తరువాత, నా కార్యాలయములోని ఉత్తరముల ద్వారా నేను వెళ్లుచున్నప్పుడు, నేను ఒకదానిని మలేషియానుండి పొందుకున్నాను. ఇది పాస్టర్ దేవరాజులనుండి, అతను అక్కడ పరిచర్య చేయుచుండెను. ఆయన ఉత్తరము ఈ విధముగా వ్రాయబడినది:

క్రీస్తునందు ప్రియమైన సహోదరుడవైన, శ్యామ్ సెల్వ రాజ్,

నేను పుస్తక ప్రియుడను, ఈ రోజు నేను పాతపుస్తకములను అమ్ము అంగడిని దర్శించాను, ఉపయోగకరమైన దానికోసము నేను వెదకుచున్నప్పుడు, నేను చినిగిపోయిన నీ మాసపత్రికయైన ప్రతిధ్వనించు పిలుపును చూశాను, నేను దానిని చదువుటను ప్రారంభించినప్పుడు, ప్రభువు నాతో ప్రత్యక్షముగా మాట్లాడుచున్నట్లు నేను భావించాను.

దయచేసి గత నెలలలోని పత్రికలను కూడ నాకు పంపించుము, నేను పోస్టల్ ఖర్చులను భరిస్తాను. నేను ముఖాముఖిగా నిన్ను కలవాలని నేను ఆశిస్తున్నాను, నేను మీ ప్రయాణము, ఆహారము, మరియు వసతి అను మొదలగువాటన్నిటిని మలేషియాలో నేను సిద్ధపరుస్తాను.

అంతేకాకుండ, మీరు సింగపూర్ మరియు ఇండోనేషియాలో దేవుని వాక్య పరిచర్య చేయుటకు నేను ఏర్పాట్లను చేస్తాను. మేము మీవంటి దేవుని సేవకుల అవసరత కలిగియున్నాము. దయచేసి త్వరగా మీ సమాధానమును తెలియజేయుము.

ప్రేమతో,

పాస్టర్ దేవరాజులు

నా డైరీయందు నేను వ్రాసిన ప్రకారముగా, పాస్టర్ దేవరాజులు గారి ఆహ్వానము మేరకు 1989వ సంవత్సరము ఆగష్టు నెలలో మలేషియాను నేను దర్శించాను. అక్కడనుండి, నేను సింగపూర్ మరియు ఇండోనేషియాలకు కూడ ప్రయాణము చేశాను. అక్కడ నేను పాపము, శాపములు, పేదరికము మరియు యేసుక్రీస్తు ద్వారా సిద్ధపరచబడిన విడుదలగురించి వందలమందికి ప్రకటించాను. ప్రభువు ఆ దేశములలో ఉన్న అనేక పరిచారకులతో నిరంతర స్నేహమును నిర్మించుకొనుటకు కృపచేత నన్ను బలపరచాడు. ఆ స్నేహము నేటివరకు నిలిచియున్నది.

ప్రభువు తన సమృద్ధియైన కృపలో, ఇంకను ఇతర దేశములను అనగా దక్షిణాఫ్రికా, యునైటెడ్ స్టేట్స్, ఇంగ్లాండ్, స్కాట్లాండ్, ఫ్రాన్స్, జెర్మనీ, స్విట్జర్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా మరియు శ్రీలంక అను మొదలగు దేశములను దర్శించుటకు నాకు ద్వారములు తెరచారు. యేసుక్రీస్తు గురించి వేలమందికి వాక్యమును ప్రకటించుటకు అవకాశమును దేవుడు కల్పించారు.

ఈ రోజు, నేను అనేక దేశములనుండి ఆహ్వానమును పొందుకొను-చున్నాను, సమయము లేని కారణమున నేను అంగీకరించలేనంతగా అవకాశములను ఆయన నాకు అనుగ్రహించారు, దేవుడు నన్ను ఇంతగా ఆశీర్వదించారు.

ప్రియమైన చదువరి, నేను ప్రకటించుచున్న ప్రభువైన యేసుక్రీస్తు నిజమైన దేవుడైయున్నారు. ఆయనే మార్గమును, సత్యమును మరియు జీవమునైయున్నారు. ఆయన మొదట రమ్ము. ఆయన సేవకు మిమ్ములను మీరు సమర్పించుకొనుము. ఆయన మిమ్ములను అద్భుతమైన మార్గము నడిపించి మీ జీవితమును సమృద్ధిగా ఆశీర్వదించును.

ఆయన బండను నీటిమడుగుగాను చెకుముకి రాతిబండను నీటి ఊటలుగాను చేయువాడు (కీర్తనలు 114:8).

---

6వ పేజి తరువాయి భాగము

ఆదికాండము 21:6....అప్పుడు శారా- దేవుడు నాకు నవ్వు కలుగజేసెను వినువారెల్ల నా విషయమై నవ్వుదురనెను.

- ✓ సందేహముతో ఒకసారి నవ్విన ఆ స్త్రీనే ఇప్పుడు గర్వముతో నవ్వుచున్నది
- ✓ అవిశ్వాసము గుసగుసలాడుచు చెప్పిన ఆ స్త్రీ నోరే ఇప్పుడు సాక్ష్యమును చెప్పుచున్నది.
- ✓ పిల్లలు కలుగని ఆ గర్భమే ఇప్పుడు వాగ్దానమును మోసుకొనుచున్నది.

దేవుడు మార్చివేశారు.

- ఆమె నొప్పి సంతోషముగా
- ఆమె సందేహమును విశ్వాసములోనికి
- ఆమె నిర్లక్ష్యమును ఉత్సవములోనికి
- ఆమె దాచబడిన నవ్వును బహిరంగ సాక్ష్యముగా

దీనినే దేవుడు మీ కొరకు మరియు నాకొరకు చేయును.

ఈ తల్లుల జీవితములలోనికి దేవుడు ప్రవేశించినప్పుడు, అసాధారణమైన కార్యములు చోటు-చేసుకున్నాయి.

| | |
|---|---|
| యేసుక్రీస్తు తల్లియైన మరియ | రక్షకుడిని గురించిన వాగ్దానము |
| సంసోను తల్లి | విమోచకుని వాగ్దానము |
| యోహాను తల్లియైన ఎలీజబెతు | మతసంస్కర్తయొక్క వాగ్దానము |
| ఇస్సాకు తల్లియైన శారా | నూతన వారసత్వము యొక్క వాగ్దానము. |

స్నేహితులారా, దేవుడు వారి జీవితములలో ఆటంకములు కలిగించి, గందరగోళమును మరియు తికమకను కలుగజేసినట్టు కనిపించవచ్చును. అయితే సరియైన సమయములో- దేవుని నిర్ణయ సమయమున- ఆయన తన వాగ్దానమును నెరవేర్చెను.

అధైర్యపడవద్దు. ఆయన వారికి చేయగలిగితే, ఆయన మీకు కూడ చేయగలరు.

దేవుడు మిమ్ములను చూచుచున్నారు మరియు మీరు ఎక్కడ ఉన్నప్పటికీ ఆయన మీ ప్రార్థనలను వింటారు. ఈ లోకము దృష్టిలో మీరు దాచబడియుండవచ్చును, అయితే మీరు ఎప్పటికిని దేవుని దృష్టిలో దాచబడియుండరు.

మిమ్ములను సిగ్గుపరచుటకు మీ దాచబడిన స్థలమును దర్శించడము కాదు గాని మిమ్ములను బలపరచుటకు ఆయన మిమ్ములను ఎదుర్కొనును. శారాను అడిగిన ప్రశ్ననే దేవుడు మిమ్ములను అడుగుచున్నారు:

యెహోవాకు అసాధ్యమైనది ఏదైనా ఉన్నదా?

ఈ రోజు, మన విశ్వాసము తిరిగి ఉజ్జీవమును పొందనివ్వు.

## గమనిక

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

- సంపాదకుడు


# నెహెమ్యా బైబిల్ కళాశాల

ప్రతిధ్వనించు పిలుపు సంస్థ

రెసిడెన్షియల్- హిందీ మరియు సాయంకాలము- తమిళ్

**26వ గ్రాడ్యుయేషన్ కార్యక్రమము** జూలై 04, 2026 శనివారము, సాయంకాలము 5 గంటలకు



ప్రత్యేక అతిథి:
రెవరెండ్. డాక్టర్. యస్. జె. కింగ్‌స్లే,

బాలర్ కల్వి నిలయం హాల్ వద్ద
యమ్. ఆర్. సి సెంటర్, అనిత మెట్రిక్యులేషన్ పాఠశాల కాంపౌండ్, 5 6, రిఛర్డ్సన్ రోడ్ వెపరి, చెన్నై- 600 007

- 2026-2027వ సంవత్సరమునకుగాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి!
- అర్హత కలిగిన విద్యార్థులను సిఫారసు చేయుము!!
- రెసిడెన్షియల్ పురుష హిందీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందుబాటులో ఉన్నది!!!
- 2026-2027వ అకాడమిక్ సంవత్సరమునకుగాను తరగతులు జూన్ 01వ తేదిన ప్రారంభమగును!!!!

ప్రార్థించి పాలుపంపులుపొందుము!

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

### *2. Bank : ICICI Bank*

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

### *3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

## OUR QR CODE:

ECHO OF HIS CALL

Scan to pay with any UPI app

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ అంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/- జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :
**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/24-26**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"**
**on 6th MAY, 2026**
**If un-delivered please return to:**
**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**